స్త్రీ నిధి రుణాలు తిరిగి చెల్లించాలి

విశాలాంధ్ర ముండ్లమూరు : గ్రామ సంఘంలోని స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించాలని స్త్రీనిధి ఎంక్వయిరీ అధికారి కే.రాము అన్నారు. స్థానిక వైకెపి కార్యాలయంలో శుక్రవారం గ్రామ సంఘ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ నిధి రుణాలు తీసుకున్నవారు ఈనెల 10వ తేదీలోపు తిరిగి చెల్లించాలన్నారు. గతంలో స్త్రీ నిధి ద్వారా తీసుకున్న రుణాలు సభ్యుల వద్ద ఉన్నాయా, మధ్య వర్తుల వద్ద ఉన్నాయా, లేక వైకెపి సిబ్బంది చేతివాటం ఏమైనా ఉందా అని విచారించారు. రుణాలు అన్ని సభ్యుల వద్దనే ఉన్నాయని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హర్షవర్ధన్, స్త్రీ నిధి మేనేజర్ పవన్ కళ్యాణ్, వైకెపిఎపియం ఎం హనుమంతరావు, సీసీలు మోహనరావు, గురవయ్య, డేవిడ్, అకౌంటెంట్ మార్తమ్మ, సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బాల్యవివాహాలు..భవితకు అవరోధాలు

విశాలాంధ్ర - ముండ్లమూరు : బాల్యవివాహాలు భవితకు అవరోధాలని మండల ప్రత్యేక అధికారి రమణ అన్నారు. మండలంలోని ఈదర గ్రామంలో శుక్రవారం బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి రమణ హాజరైనారు. ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే పరిపక్వత లేకుండా వివాహాలు చేసినట్లయితే ఆరోగ్యంతో పాటు కుటుంబ సమస్యలు కూడా తలెత్తుతాయి అన్నారు. వివాహాల వయస్సు 18 సంవత్సరాలు నిండేంతవరకు వివాహాలకు దూరంగా ఉంచాలని అన్నారు. ఎంపీడీవో ఎన్ వి ఎల్ హనుమంతరావు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించారు తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తు కోసం బాల్య వివాహాలు అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా 11వ మహాసభలు 9వ తేదీ ఒంగోలు మల్లయ్య లింగం భవన్ సిపిఐ కార్యాలయం నందు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు యం.విజయ తెలిపారు. మహాసభలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వి.జయలక్ష్మి హాజరుకారున్నారని తెలిపారు. 9వ తేదీ జరుగు ప్రకాశం జిల్లా మహాసభలకు జిల్లాలో పార్టీ నియోజకవర్గ బాధ్యులు, మండల బాధ్యులు మహిళలను పంపించి మహాసభ జయప్రదానికి కృషి చేయగలరని కోరారు. సమావేశంలో మహిళా సమాఖ్య సభ్యులు అనంతలక్ష్మి, ఆర్ లక్ష్మి,శాంతి లత, కోటేశ్వరమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర - దోర్నాల : దోర్నాల 3 రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం ను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవ సాయ అధికారి జవహర్లాల్ నాయక్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతు ప్రస్తుతం ఖరీఫ్ లో వేసిన పంటలైన మిరప, ప్రత్తి, కంది పంటలు వర్షా భావ పరిస్థితి వలన ఎండి పోవడం, పంటలు బెట్టకు రావడం గమనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

గుంటి గంగ దేవాలయం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర తాళ్లూరు: పకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తాళ్లూరు మండలం తూర్పుగంగవరం పంచాయతీ పరిధిలోని గుంటి గంగక్షేత్ర దేవాలయం హుండీ లెక్కింపు శుక్రవారం దేవాలయ ఆవరణలో నిర్వహించారు. దేవాదాయ శాఖ కందుకూరు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ,దేవాదాయ శాఖ ఈవో ఏబీ భాస్కర్ రెడ్డి, గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఇతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో హుండీలోని నగదును లెక్కించారు. 2023 సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీ నుండి 2023 వ సంవత్సరం నవంబర్ 3వ తేదీ వరకు హుండీలో భక్తులు వేసిన నగదును లెక్కించారు. 7,02,439 రూపాయల ఆదాయం లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పోగుల ప్రభాకర్, దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కోటా శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, దేవాదాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే

విశాలాంధ్ర-కంభం: కంభం మండలంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించినట్లు ఎంఈఓ. బి.మాల్యాద్రి తెలిపారు. శుక్రవారం మండలంలోని కందులాపురం ప్రాథమికోన్నత పాఠశాల, అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాల, బాలికోన్నత పాఠశాల, ఆల్ఫా ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల మరియు కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తదితర పరీక్షా కేంద్రాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ, ఓఎంఆర్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా సామర్థ్యాలను అంచనా వేసేందుకు 3, 6 మరియు 9వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించి,వారి వారి వాస్తవ సామర్థ్యాలను జాతీయ స్థాయిలో అంచనా వేయనున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, విద్యార్థుల సంఖ్య, పౌష్టికాహార నాణ్యతను పరిశీలించారు.

యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి

- కరవు మండలాలుగా ప్రకటించాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల, ఈశ్వరయ్య

విశాలాంధ్ర - మార్కాపురం : తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక, పంట కోసం ఇచ్చిన అప్పులు తీర్చలేక వ్యవసాయ రైతులు, కూలీలు వలస బాట పట్టారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సుకు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా నేడు రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో ఉన్నప్పటికీ ప్రజలు ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించడం అత్యంత దారుణమని అన్నారు. రాష్ట్రంలో 18 జిల్లాలలో కరవు విలయతాండవం చేస్తుంటే కేవలం మొక్కుబడిగా కొద్ది మండలాలను మాత్రమే కరవు మండలాలుగా ప్రకటించడం అత్యంత దారుణమని, ఇది ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కరవు మండలాలుగా ప్రకటించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేశారు. కరవు మండలాలుగా ప్రకటిస్తే కేంద్ర ప్రభుత్వం గుర్తించి కనీసం అధ్యయనం చేసి కొంత మేరకైనా సహాయక చర్యలను చేపట్టే అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున కరవు పరిస్థితులు నెలకొని వుంటే మంత్రులు ఏ ఒక్కరు కూడా క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్రజలను పలకరించిన పాపాన పోలేదని విమర్శించారు. ఇక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి బయటకు వచ్చే పరిస్థితి ఏమాత్రం లేదని, ఇలాంటి వ్యక్తిని గతంలో మేము ఎప్పుడు చూడలేదని విమర్శించారు. జగన్ రెడ్డి ఢిల్లీలో భజన రెడ్డి గాను, తాడేపల్లిలో బటన్ రెడ్డి గాను మారి పోయారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి ఏమాత్రం లేదని, పట్టణాల్లోను, గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, దీంతో రోడ్డు నుండి ఇంటికి వెళతమా ? లేదా అనే సందేహం కూడా ప్రజల్లో నెలకొందని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, దీంతో కొనుగోలు చేయలేక పేదలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలు పూర్తిగా తగ్గిస్తానని వాగ్దానం చేసిన జగన్ అధికారం లోకి వచ్చిన తర్వాత అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ రెట్టింపుగా రేట్లు పెంచాలని విమర్శించారు. అలాగే మరోవైపు విద్యుత్తు రేట్లను ఘననియంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచు కుంటూ పోతుందని విమర్శించారు. చాల మంది పేదలు విద్యుత్ బిల్లులు చెల్లించలేక మీటర్లను రద్దు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పేదల జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని, లేనిచో భవిష్యత్తులో తమ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్, రైతు సంఘాల కమిటీ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్కే సైదా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు జావీద్ అన్వర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె కాసిం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రోప్ జంప్ స్కిప్పింగ్ పోటీల్లో దోర్నాల బాల, బాలికల ప్రతిభ

విశాలాంధ్ర - దోర్నాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థులు రామావత్ గోపీ నాయక్ (గోల్డ్ మెడల్) (9.వ.తరగతి), మెఘావత్ మల్లేశ్వర నాయక్ (సిల్వర్ మెడల్) (10.వ.తరగతి), యం. విజయ లక్ష్మి (బ్రాంజ్ మెడల్) (8.వ.తరగతి), డి. ఖాజాబీ (సిల్వర్ మెడల్) (7.వ.తరగతి)లు జాతీయ స్థాయి రోప్ జంప్ స్కిప్పింగ్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి "స్వర్ణం , రజితం, కాంస్య పతకం కైవసం చేసుకుని "విజయభేరి మోగించి అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ స్కిప్పింగ్" పోటీలకు ఎంపి కయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యా యులు యస్.వి. నారాయణరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పి. రామా నాయక్ హెచ్. రామా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతీయ స్థాయి ఎంపిక కార్యక్రమం గత నెల అక్టోబర్ 15,16, 17 వ.తేదీన గుంటూరు జిల్లా తెనాలి ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి 'జంప్ రోప్ స్కిప్పింగ్' పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను చాటి, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచి ఈ నలుగురిలో ఆర్. గోపీ నాయక్ "అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ స్కిప్పింగ్ " పోటీలకు ఎంపిక కావడం జరిగినది.

అంతర్జాతీయ స్థాయి పోటీల వేదిక :- ఎంపికైన విద్యార్థి ఆర్. గోపి నాయక్ డిసెంబర్ నెల 16 నుండి 20 వ. తేదీ వరకు బ్యాంకాక్ "థాయిలాండ్" దేశంలో జరగబోయే అంతర్జాతీయ స్థాయి "జంప్ రోప్ స్కిప్పింగ్" ఛాంపియన్షిప్ పోటీల్లో వీరికి దాతలు చేయూత నిచ్చి,దాతలు సహకరిస్తే పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ చాటి, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఆర్. గోపీ నాయక్ ను, జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన అలాగే మల్లేశ్వర నాయక్ ను, విజయలక్ష్మి ని,ఖాజాబీలను మరియు శిక్షణ ఇచ్చి, వి. నాగ మూర్తి ,విజయ మాణిక్యం అనసూయ దేవి , కిరణ్ కుమార్ , పోలయ్య , మీటే నాయక్ , శివ కుమారి, యోగా మాస్టర్స్ ఎ.మహేశ్వర్ రెడ్డి , పి.ప్రేమ్ చంద్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

వై.పాలెం ఏఎంసీ చైర్మన్‌గా సింగారెడ్డి నాగమణి

- వైస్ చైర్మన్‌గా కొర్రపోలు జయరావు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా సింగారెడ్డి నాగమణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చైర్మన్ తరఫున ఆమె భర్త పోలిరెడ్డి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతులమీదుగా శుక్రవారం ఉత్తర్వుల కాపీ అందుకున్నారు. వెలగపూడి సచివాలయంలోని మంత్రి చాంబర్లో జరిగిన ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పిచ్చయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూర్తి రెడ్డి, పుల్లలచెరువు కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, ఎంద్రపల్లి స్వామి, పబ్బిశెట్టి శీను తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

నూతనంగా నియమితులైన కమిటీ వివరాలు :
గౌరవ చైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్. చైర్మన్ : సింగారెడ్డి నాగమణి వైస్ చైర్మన్ : కొర్రపోలు జయరావు. సభ్యులుగా : హసవత్ హనిమిబాయ్, కుక్క ముడి మరియమ్మ, జడ్డా కుమారి, పల్లె సుస్మిత, బత్తుల గంగమ్మ, దూదేకుల కాశమ్మ, దుగ్గంపూడి అంబమ్మా, పంది గంగరాజు, రేల వెంకట రమణారెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, దోగి పర్తి సంతోష్ కుమార్, కొల్లా నారాయణమ్మ, దూదేకుల చిన్న మౌలాలి ఉన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : బాల్య వివాహాలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలపైన ఉందని మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల ఎంపీడీవో కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులతో బాల్య వివాహాలపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోబడిన పిల్లలకు బాల్యవివాహాల వల్ల జరిగే నష్టం గురించి తల్లిదండ్రులకు వివరించడం ద్వారా వాటిని అరికట్టవచ్చు అన్నారు. సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లను, మహిళా పోలీసులను, అంగన్వాడి కార్యకర్తలను భాగస్వాములను చేసి గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు బాల్య వివాహాలు పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పంచాయతీల వారీగా పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విజయ భాస్కర్ రెడ్డి, షేక్ రజియా, రాయల పద్మ, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అతి తక్కువ నీటి వనరులతో చిరుధాన్యాల సాగు

విశాలాంధ్ర - తాళ్లూరు: తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో, అతి తక్కువ నీటి వనరులతో చిరుధాన్యాల సాగు చేసినట్లయితే రైతులకు అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి బి ప్రసాదరావు అన్నారు. మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామంలో శుక్రవారం క్షేత్ర పర్యటన సందర్భంగా చిరుధాన్యాల పంటలను, ఊదల పంట దిగుబడిని పరిశీలించారు. వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వలన జూన్ ,ఆగస్టు నెలలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయినందున తక్కువ నీటి వనరులతో సాగు చేసే చిరుధాన్యాలు, ఊదలు తదితర పంటలకు సంబంధించిన మినీ కిట్ల ద్వారా పంటలను సాగు చేసే విధానాన్ని రైతులకు సూచించామని దాని ప్రకారం సాగు చేసిన రైతులకు చిరుధాన్యాలలో మంచి దిగుబడి లభించిందని ఆయన తెలిపారు. చిరుధాన్యాలలో ప్రధానంగా ఉన్న ఊదలను అంతర పంటగా రైతులు వేశారని డి. హెచ్. బి.యం. 93-3 రకం పంట ఊదలను రైతులు అంతర్ పంటగా వేశారని, 3 నెలలలో మంచి దిగుబడి లభించిందని ఆయన తెలిపారు. ఊదలు క్వింటా ఒక్కింటికి 4500రూపాయల మార్కెట్ ధర ఉన్నట్లు ఆయన తెలిపారు.

మొక్కలు పెంచుదాం ప్రకృతిని పంచుదాం

పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ వీరభద్రాచారి

విశాలాంధ్ర - ఒంగోలు : పర్యావరణ పరిరక్షణ,కాలుష్య నివారణ కోసం ప్రజలందరూ విరివిగా మొక్కలు నాటాలని తద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి. వీర భద్రాచారి పిలుపునిచ్చారు.శుక్రవారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన కోటి మొక్కల కార్యక్రమాన్ని చిత్త శుద్ధితో నిర్వహించాలని కోరారు. జాతీయ రహదారుల విస్తరణ పేరుతో విచ్చలవిడిగా పెరిగిన సంవత్సరాల వయసున్న చెట్లను నరకడం సరికాదన్నారు.ప్రభుత్వాలు ఆధునిక విధానాలు అవలంబించాలని, చెట్లను తొలగించి మరోచోట నాటే విధానాన్ని, ఆయా యంత్రాంగాన్ని తయారు చేసుకోవాలన్నారు. ప్రతివిద్యార్థిని వారి,వారి పుట్టిన రోజు సమయాలలో మొక్కలు నాటే సంస్కృతిని వారికి ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు యాజమాన్యాలు అలవాటు చేయాలన్నారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు,యువతను భాగస్వామ్యులు కావాలని వీర భద్రా చారి కోరారు.

చలో హైదరాబాదు విజయవంతం చేయాలి

శాలాంధ్ర-పామూరు: ఎస్సి వర్గీకరణ చట్టభద్దత కోరుతూ నవంబర్ 11న హైదరాబాద్ లో జరిగే మాదిగ విశ్వరూప మహాసభ ని విజయవంతం చేయాలని మండల ఉద్యోగ మాదిగ సమాఖ్య అధ్యక్షులు రాచారి ఏలియా పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మండలంలోని నర్రమారెళ్ళ గ్రామంలో జరిగిన సమావేశంలో ఏలియా మాట్లాడుతూ మాదిగ వర్గీకరణ చేయాలన్న డిమాండ్ ను ప్రభుత్వాలు దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు చలో హైదరాబాద్ కార్యక్రమమును చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, సర్పంచ్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

దారపనేనిని పరామర్శించిన మిత్రులు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌ను శుక్రవారం మిత్రులు భారత చైతన్య యోజన జాతీయ ప్రధాన కార్యదర్శి, విజయవాడ మాజీ కార్పొరేటర్ డాక్టర్ కాకు మల్లికార్జున యాదవ్, ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం సిఎస్ పురం మండలం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ పరామర్శించారు. ఇటీవల హృదయానికి సంబంధించిన చికిత్స చేయించుకున్నారని తెలుసుకొని, హైదరాబాదులోని నిహారిక ఇంటర్ లేక్‌లోని దారపనేని స్వగృహంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

వార్డు మెంబర్ రాజీనామా?

విశాలాంధ్ర-పామూరు: మండల కేంద్రమైన పామూరు మేజర్ పంచాయతీ 5వ వార్డు మెంబర్ నీరుకట్టు ధనలక్ష్మి తన పదవికి రాజనామా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్‌గా ఏన్ని కయ్యారు. పట్టణంలోని అంకాలమ్మ వీధి అంగన వాడి స్కూల్ సహాయకురాలుగా ఎంపికైంది. ప్రజా ప్రతి నిధిగా ఉంటూ ఉద్యోగం ఎలా అన్న అభియోగాలు వస్తుం డటంతో 2023 అక్టోబర్ 27 వ తేదీన రాజనామా లేఖ ను ఎంపీడీఓ కార్యాలయంలో అందజేసినట్లు ధనలక్ష్మి తెలిపింది.

నాపై బురద చల్లితే సహించను

కనిగిరి జడ్పీటీసీ కస్తూరి రెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : 2014 నుంచి వైసీపీలో నిజాయితీగా పనిచేసి ప్రస్తుతం జడ్పిటిసిగా ప్రజలకు నిస్వార్థ సేవ అందిస్తున్నానని కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి అన్నారు. జడ్పిటిసి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనపై వైసీపీ నాయకులు చేసిన చౌకబారు విమర్శలను ఖండించారు. తాను టిడిపితో కుమ్మకు కాలేదని ఎమ్మెల్యే కార్యాలయంలో గుమస్తా పనిచేసే చిత్రగుప్తుడు లాంటి వాళ్లే టిడిపితో పొత్తు పెట్టుకుని విమర్శలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణం పోయేంతవరకు వైసీపీ పార్టీలో ఉంటానని లేకుంటే రాజకీయం నుంచి విరమించుకుంటానన్నారు. వైసిపి పార్టీకి విధేయుడుగా పని చేయబట్టే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జడ్పిటిసిగా బీఫామ్ ఇచ్చారని, బియ్యం వ్యాపారం చేసే రెడ్డి నాకు బీఫామ్ ఇవ్వలేదని అన్నారు. 2019 అసెంబ్లీ, స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేసి సర్పంచ్లను ఎంపీటీసీలను గెలిపించు కున్నారని గుర్తు చేశారు. టిడిపితో కుమ్మకైనట్లు గత ఐదు సంవత్సరాల చరవాణిలో కాల్ డేటా తీద్దామని... టిడిపితో కుమ్మకైనట్లు నిరూపిస్తే స్వచ్ఛందంగా జడ్పిటిసి, భార్య హాజరతమ్మ (ఎంపీటీసీ) పదవులకు రాజీనామా చేస్తానన్నారు. కాకుంటే మీరు రాజకీయ సన్యాసం తీసుకుంటారా... అని సవాల్ చేశారు. చౌకబారు విమర్శలు చేస్తుంటే మనస్థాపానికి గురై పార్టీకి నష్టం జరుగుతుందని ఉద్దేశంతో ఓపికతో ఉంటున్నానని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనిగిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇచ్చినా పార్టీకి కట్టుబడి విధేయతగా పని చేస్తానన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్లుగా ఎవరికి ఉద్యోగాలు ఇచ్చిన నాకు సంబంధం లేదని.. నేను ఎవరికి ఫిర్యాదు చేయ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాయకులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర నాగులుప్పలపాడు : పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఆత్మ పిడి అన్నపూర్ణమ్మ సూచించారు. శుక్రవారం బి.నిడమానూరు రైతు భరోసా కేంద్రం పరిధి లోని రైతు ఉత్పత్తి దారుల సంఘాల రైతులు సాగు చేసే పంటలపై జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి. వెంకటరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వనరుల కేంద్రం పిడి అన్నపూర్ణమ్మ వివిధ పంటలలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు వివరించారు. విత్తనశుద్ధి, జీవన ఎరువుల వాడకం ,పచ్చి రొట్ట ఎరువులు ప్రాముఖ్యత వంటి విషయాలు రైతులకు తెలియచేశారు.మండల వ్యవసాయ అధికారి పి వెంకటరావు రైతు ఉత్పత్తి దారు సంఘాల ఏర్పాటుతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా శనగ విత్తనాలు 40% రాయితీ పై ఎకరానికి 40 కెజిలు అందించ నున్నట్లు తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ రాణి మాట్లాడుతూ రైతు వారి పంటల వాట్సాప్ గ్రూపులు ద్వారా సాంకేతిక సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించనున్నట్లు తెలిపారు. వరి మినుము, శనగ సాగు పంటల లో వచ్చే పురుగులు తెగుళ్లు మరియు యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో శేషమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపులపై లోతైన దర్యాప్తు

- నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపులపై లోతైన దర్యాప్తు
- 72 మంది నిందితులను గుర్తించాం
- 38 మంది అరెస్ట్
- 54 కేసులు నమోదు
- అక్రమాలతో సంబంధం ఉంటే అధికారులపైనా చర్యలు
- జిల్లా కలెక్టర్ ఎస్పీ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో ఒంగోలు : నకిలీ డాక్యుమెంట్స్ స్టాంపులు ఫోర్జరీ సంతకాలతో జరిగిన భూ అక్రమాలపై ఫిర్యాదులు రాగానే జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి వీటిపై వేగంగా దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ దిశగా చేపట్టిన చర్యలపై శుక్రవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీతో కలిసి నకిలీ డాక్యుమెంట్లు ఫోర్జరీ సంతకాలు స్టాంపులపై జరుగుతున్న విధానాన్ని ఆయన వివరించారు. ఒంగోలు మండలం ముక్తి నూతలపాడు నూతల పాడు గ్రామ సర్వేనెంబర్ 163 .165,183 లోని తమ భూములకు నకిలీ డాక్యుమెంట్లతో వీలునామాలు తయారుచేసి బెదిరిస్తున్నారని ఈ వ్యవహారంలో విచారణ చేసి తమకు న్యాయం చేయాలంటూ సెప్టెంబర్ 26న ఒంగోలు జడ్పిటిసి సిహెచ్ కోమలేశ్వరి ఫిర్యాదు చేశారన్నారు. ఇలాంటి భూకబ్జాలు జరుగుతున్నాయని ఒంగోలు నగర మేయర్ గంగాడి సుజాత కూడా ఫిర్యాదు చేయటంతో అధికార యంత్రాంగం దృష్టిస్తారించగా ఈ భూ అక్రమాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు స్థానిక లారీపేటలోని ఓ ఇంటిలో సోదాలు చేయగా పూర్ణచంద్రరావు అనే వ్యక్తి అక్రమ ంగా మీ సేవ వార్డు సచివాలయాలతో కాళీ డాక్యుమెంట్లు కలిగి ఉండటంతో అవసరమైన సర్టిఫికెట్లను ఫోర్జరీ సంతకాలతో నకిలీ స్టాంపులతో సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఆ ఇంటిలో 123 పత్రాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ విభాగాలకు సంబంధించిన దాదాపు 25 నకిలీ లబ్బర్ స్టాంపులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ అక్రమాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన పోలీసులు, రిజిస్ట్రేషన్, అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశామన్నారు. భూ అక్రమాల వలన బాధితులైన వారి నుండి అక్టోబర్ 7వ తేదీ ప్రత్యేకంగా ఫిర్యాదులు సేకరించి వీటిపై దర్యాప్తు కోసం సిట్‌కు సహకరించేలా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ,మున్సిపల్ శాఖల నుంచి కొందరు అధికారులను ప్రత్యేకంగా కేటాయించామన్నారు. ఈ అక్రమాలకు సంబంధించి ఇప్పటివరకు 572 డాక్యుమెంట్లను, 60 వరకు వివిధ విభాగాలకు చెందిన రబ్బరు స్టాంపులను సీజ్ చేశామన్నారు. దాదాపు 1200 నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లను కూడా పోలీసులు స్వాధీనం పంచుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 72 మంది ముద్దాయిలను గుర్తించమన్నారు. వీరిలో 38 మందిని అరెస్ట్ చేసామని తెలిపారు. ఇద్దరు ఏఎస్పీలు, ముగ్గురు డిఎస్పీలు, 17 మంది సీఎంతో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఖాళీగా ఉన్న స్థలాలకు వివాదాస్పద భూములకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించటం ఎలాంటి వివాదాలు లేని భూములను కూడా ఈ నకిలీ డాక్యుమెంట్లతో వివాదాల్లోకి లాగటం వంటి చర్యలకు ఈ ముఠా పాల్పడుతున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దర్యాప్తు తీరుపై రాజకీయ కోణంలో అనుమానాలు ఊహాగానాలు సరికాదన్నారు. పోలీసులు పకడ్బందీగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. పూర్ణచంద్రరావు ముఠాపై 54 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు అనుమానితుల పేర్లను వెల్లడిస్తే వారు పారిపోతారు అన్న కోణంతోనే పేర్లు వెల్లటించడం లేదన్నారు. సంబంధం ఉంటే అధికారుల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో డాక్యుమెంట్లను సరఫరా చేసిన స్టోర్ కీపర్‌ను అరెస్ట్ చేశామన్నారు.

రేషన్ వాహనాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర -కనిగిరి: రేషన్ వాహనాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ తనిఖీ చేశారు. శుక్రవారం కనిగిరి ఇందిరా కాలనీలో ఇంటింటికి రేషన్ సరుకు పంపిణీ చేయు ఎండియు వాహనం సరుకులను పరిశీలించారు. రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా వాహనం ద్వారా వస్తుందా...? లేదా..? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దీప సచివాలయం సిబ్బంది వార్డు ప్రజలు ఉన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- కనిగిరి: ఆల్ ఇండియా నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చాటారు. నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షల్లో కనిగిరి రెండో బ్యాచ్ లోని సి బ్యాచ్ విద్యార్థులు లెవెల్ 2 కి 60 మందికి ఎంపికైనారు. ఈ పరీక్షల్లో మాథ్స్ 20 మంది, ప్యాట్ 16, చాట్ 24 మంది ఎంపికైనారు. విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం అంజయ్య, ఆర్ ఐ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ అనీస భాను, కోఆర్డినేట్ మల్లికార్జున, ఇన్చార్జి శ్రీనివాస్, డీన్ రవికుమార్, వెంకట్రావు, ఏవోస్ మునీర్, బత్తుల తదితరులు పాల్గొన్నారు.

వరిలో సుడిదోమను నివారించాలి

విశాలాంధ్ర - ముండమూరు : (వరి పంటలో సుడిదోమ ఆశించిందని వాటి నివారణకు పొలాన్ని ఆరబెట్టాలని మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ అన్నారు. మండలంలోని పులిపాడు గ్రామంలో శుక్రవారం గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023- 2024 సంవత్సరానికి సంబంధించి వైయస్సార్ రైతు భరోసా రెండవ విడత రైతుల జాబితాను ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగింది. సుడిదోమను నివారించడానికి ముందుగా పొలం ఆరబెట్టి సూచించినటు వంటి మందులు పిచికారిచేసుకోవడం వలన సుడిదోమ నివారించబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా వరి పంటలో ఉల్లి కోడు ఉధృతం తక్కువగా ఉన్నప్పుడు మార్షల్ కార్బో సల్ఫేట్ 25 శాతం ఈసీ 400 మిల్లీలీటర్లు ఒక ఎకరానికి, ఉధృతం ఎక్కువగా ఉంటే బెల్ట్ ఎక్స్ పోర్టు అనే మందు 300 మిల్లీమీటర్లు ఎకరానికి పిచికారి చేసుకుంటే కొంతవరకు నివారించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ క్రాంతి రత్న, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన

విశాలాంధ్ర - తాళ్లూరు: అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య, పండితుల వేదమంత్రాల నడుమ శ్రీ స్వయంభు వీర నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట ,జీవ ధ్వజస్తంభ విమాన శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాలు మండలంలోని నాగం బొట్ల వారి పాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది .గ్రామానికి దూరంగా కొండపై వెలసిన నరసింహస్వామి పాతకాలపు దేవాలయాన్ని తొలగించి దాని స్థానంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో నూతల దేవాలయాన్ని నిర్మించి గత మూడు రోజుల నుండి వేద పండితుల ప్రత్యేక హోమాలు, యాగాల మధ్య, వేదాల మంత్రాల సాక్షిగా ప్రతిష్టాపన కార్యక్రమాలను శుక్రవారంతో ముగించారు. బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన మూలం రాజు రాజ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో, వేద పండితుల సహాయ సహకారాలతో ప్రత్యేక యాగాలు నిర్వహించి శుక్రవారం ఉదయం నరసింహ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, జీవ ధ్వజస్తంభ విమాన శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాలు వేలాది మంది భక్తజనుల మధ్య నిర్వహించారు. తదుపరి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామము నుండే గాక మండలం నుండి జిల్లా నలుమూలల నుండి వేలాదిగా భక్తులు, మహిళా భక్తులు పాల్గొని ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తిలకించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

7న ప్రజారక్షణ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర నాగులుప్పలపాడు : సిపియం ఆద్వర్యంలో జరుగుతున్న ప్రజారక్షణభేరి బస్సు యాత్ర 7వతేదిన సంతనూతలపాడు నియోజక వర్గం వస్తున్న సందర్బంగా జరిగే బహిరంగ సభను జయప్రదంచేయాలని సిపియం జిల్లానాయకులు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్బంగా మాబు జయంతిబాబులు మాట్లాడుతూ రాష్ట్రంలో మోదీ ఆదేశించినట్లుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాటిస్తాడు ఇద్దరు కలిసి ప్రజల జేబులు నొక్కేస్తారని విమర్శించారు. పదేళ్ళ మోదీ పాలనలో ఓక్క ప్రాజెక్టు కట్టారా అని ప్రశ్నించారు. అదేవిదంగా ఓక్కప్రాజెక్టు కట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించిన దాఖలాలు లేవన్నారు అటువంటి మోధీని వైసిపి టిడిపి జనసేన పార్టీలు ఎందుకు బలపరుస్తున్నాయో సమాధానం చెప్పాలన్నారు. మండలంలో ఖరీప్ లో వేసిన పంటలు ఎండిపోతున్నాయని రబీ సాగు ప్రశ్నార్ధకంగా మారిందని దాంతో రైతాంగం తో పాటు కూలీలు తల్లడిల్లిపోతున్నారు. ఈనేపద్యంలో మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతుంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసారు. అదేవిదంగా సాగరునుండి 2 టిఎంసిలు నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలన్నారు.

వీరయ్యపాలెంలో పర్యటించిన రామకృష్ణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలం వీరయ్యపాలెం గ్రామానికి సీపీఐ కరువు బృందం పర్యటించింది. యర్రగొండపాలెం పంచాయితీలో భాగమైన వీరాయిపాలెం గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకొక పంచాయతీ పరిధిలో ఉన్నప్పటికి గుర్తింపు పొందని గ్రామంగా వెలివేయ బడిందనే ఆవేదన ఆ గ్రామ ప్రజల్లో ఉంది. రోడ్డు, నీళ్ళు, పారిశుద్యం వారే చందాలను వేసుకొని చేసుకున్న పరిస్థితి అని సాగర్ పైపులైను మా గ్రామం మీదుగా పోతున్నా మా గ్రామానికి నీళ్ళ అందించడం లేదని ఆ గ్రామ మహిళలు రాష్ట్ర సీపీఐ కార్యాదర్శి రామక్రృష్ణ ముందు మొరపెట్టుకునే దీన పరిస్థితి కనిపించింది. మొదటి సారి మాగ్రామానికి పోరాట పార్టీ నేత వచ్చాడని ఆగ్రామంలోని ప్రజలు, మహిళలు స్వాగతించారు. గ్రామంలో గుడిదాపులో కుర్చీలను వేసి, పూలు శాలువలు హారతులు సిద్ధం చేసారు. అయితే మేము సంతోషాలకు, సంబరాలకు రాలేదని కరు వుతో కటకటలాడుతున్న మీదీన పరిస్థితులను తెలుసుకోవాలని వచ్చామని, గ్రామం కాదు మీ పొలాల్లో తిరగాలని కరువు తీవ్రతను తెలుసుకోవాలని వచ్చామని సీపీఐ పార్టీ పెద్దలు వారిని వారించి దండలను శాలువలను తిరస్కరించారు.

స్పందన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర- కొనకనమిట్ల : స్పందన కార్యక్రమంలో ఇచ్చిన అర్జీలను విచారణ చేపట్టి వీలైనంత త్వరలో ఆ సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి శ్రీనివాసులు అన్నారు మండల కేంద్రమైన కొనకనమిట్లలోని బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అధికారులు వచ్చిన దరఖాస్తులనువిచారణ చేపట్టి వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులకు ఆదేశించారు కొనకనమిట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులు ఉన్న ఆదుకోవా లని ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి పలువురు వైసీపీ నాయకులు జాయింట్ కలెక్టర్కు అర్జీ అందజేశారు సిద్దవరం పంచాయితీలోని 24 బై ఒకటి లో 17 ఎకరాల 10 సెంట్లు భూమిలో నాలుగు ఎకరాలు ఫారెస్ట్ అధికారులు ఆక్రమించుకొన్నారని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకట్ రెడ్డి జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు వాగుమడుగు పంచాయతీలోని బోరపాడుకు చెందిన బూదాల కొండమ్మకు చెందిన సర్వేనెంబర్ 26/1లో రెండు ఎకరాల భూమిని కదమా బ్రహ్మేశ్వరావు పేరుమీద ఆన్లైన్ చేశారని అధికారులకు అర్జీ అందజేశారు తాసిల్దార్ సాజిదా మాట్లాడుతూ భూ సంబంధించిన సమస్యలు ఇతర సమస్యలు మొత్తం కలుపుకొని 1 89 అర్జీలు అందజేశారని ఆ అర్జీలపై విచారణ చేపట్టి వీలైనంత త్వరలో పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్య క్రమంలో ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ రెండవ డిప్యూటీ కలెక్టర్ మధు జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారా యణరెడ్డి జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు అర్జీదారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది

నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు: వైసీపీ నాలుగున్నర ఏళ్ళ పాలనలో రాష్ట్రం అన్నీ రంగాల్లో వెనుకబడిందని నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పరమేశ్వర నగర్ లో పర్యటించిన టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతీ కుటుంబానికి లబ్ది చేకూరుతుందని వివరించి వారికీ బాబు ష్యూరిటీ బాండు పేపర్లను అందచేశారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో అన్నీ వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు షేక్ షేక్షావలి, మండల ప్రధాన కార్యదర్శి దూదేకుల నరసింహులు, మాజీ సర్పంచులు ముచ్చుకుంట్ల రామ సుబ్బయ్య, చెన్నబోయిన రామకృష్ణ,మందగిరి రంగస్వామి, ప్రసాద్,పాముల మునెయ్య, వెంకటయ్య, షేక్ అమీర్, ముత్తూరి వెంకటేశ్వర్లు, నిడిగంటి మల్లిఖార్జున, గోరా చంద్రుడు, చెరుకూరి ఉన్నూరు బాషా,పల్లె సుదర్శన్ రావు, దండు సుబ్బయ్య బొడ్డు వెంగలరావు, ఆనంద్,కంచర్లకిరణ్ గౌడ్, వినుకొండ చిన్న ఓబయ్య పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

మంత్రి విశ్వరూప్‌కి బిల్లా చెన్నయ్య విజ్ఞప్తి

విశాలాంధ్ర - ఒంగోలు : రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏపి రవాణాశాఖా మంత్రి విశ్వరూప్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి దళితుల సమస్యలను వినతి రూపంలో వివరించారు. ఒంగోలులో అంబేద్కర్ ఆడిటోరియాన్ని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేతుల మీదగా శంఖు స్థాపన జరిపించాలని కోరారు. అదే విధంగా దళితులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ముఖ్యంగా దళితుల భూములను ఆక్రమణలను గురౌతున్నాయని పేర్కొన్నారు. దళితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బిల్లా చెన్నయ్య మంత్రి విశ్వరూప్ను కోరారు. మంత్రిని కలిసిన వారిలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అడ్డుకోవాలి

విశాలాంధ్ర-పెద్దారవీడు: బాల్య వివాహ రహిత సుంకేసులగా నిర్మించడంలో అధికారులు, కమిటీ సభ్యులు పాత్ర కీలకమని సుంకేసుల సర్పంచి గుద్దెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ఆర్. పెద్దిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.బాల్య వివాహాలు చేయడం సాంఘిక దురాచారం బాలల హక్కుల పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య వ్యవస్థలో పలు మార్పులు చేసి బాలలు అందరూ చదువు కోవాలన్నారు.

ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధానికి మోదీ ప్రభుత్వ మద్దతు సిగ్గు చేటు

విశాలాంధ్ర - దర్శి : గత 28 రోజులుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం అమానుషంగా సాగుతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. యుద్ధం ఆపాలి, శాంతిని నెలకొల్పాలని ఈరోజు దరిశి గడియార స్తంభం సెంటర్లో సిపిఎం నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంజనేయులు మాట్లాడుతూ అమెరికా అండతో పాలస్తీనా పై ఇజ్రాయిల్ అమానుషమైన హత్యాకాండ సాగిస్తున్నదని అన్నారు. యుద్ధ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై భద్రతా మండలి లో జరిగిన సమావేశాలకు మోడీ హాజరు కాకపోవడం విచారకరమని అన్నారు. అమెరికా అడుగులకు మడుగులొత్తుతు, భారత దేశ సాంప్రదాయానికి భిన్నంగా ఇజ్రాయలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే ఈ యుద్ధంలో 9000 మందికి పైగా మరణించారని, వారిలో 3600 మంది చిన్నారులు ఉన్నారని అన్నారు. ఇటీవల ఒక హాస్పటల్ మీద ఇజ్రాయిల్ బాంబు దాడి చేయగా అందులో చికిత్స పొందుతున్న 500 మంది క్షతగాత్రులు, 116 మంది వైద్యులు, 200 మంది వైద్య సిబ్బంది మృతి చెందారని

2024లో బహుజన ప్రత్యామ్నాయ రాజకీయ ఫ్రంట్ ఏర్పడాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

విశాలాంధ్ర - ఒంగోలు : రానున్న 2024 ఎన్నికల్లో బహుజన ప్రత్యామ్నాయ రాజకీయ ఫ్రంట్ ఏర్పాడాల్సిన అవసరం ఎంతైన ఉందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసన శంకరరావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శు క్రవారం ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక సరోవర్ హెూటల్లో జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో బీసీ సంక్షేమ సంఘం రాజకీయ శక్తిగా మారబోతుందని అన్నారు. బీసీ ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు తర్వాత బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తూ వచ్చాయన్నారు. బీసీల అభివృద్ధిని పట్టించుకోడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్క రాజకీయ పార్టీ బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని, తప్పా రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చెందారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో బహుజన ప్రత్యామ్నాయ రాజకీయ ఫ్రంట్ ఏర్పడాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా కదలాల్సిన సమయం ఆసన్నమైయ్యిందన్నారు. ఈ క్రమంలో బీసీ సంక్షేమ సంఘాన్ని అన్నీ జిల్లాలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

5న ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

ఈనెల 5వ తేదీన ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా, ఒంగోలు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని బీసీ సోదరులు, సోదరీమణులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. బీసీల సంక్షేమం కోసం నిరంతరం నూతన కమిటీ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగ మల్లేశ్వరరావు, రాష్ట్ర సమన్వయకర్త గోనుగుంట బ్రహ్మనంద శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారు సోమరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ. ద్వారకా శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ నాగరాజు, నగర అధ్యక్షులు మెటె భాస్కర్, నగర ప్రధాన కార్యదర్శి పోతులూరి శివ బ్రహ్మాచారి, జిల్లా ఉ పాధ్యక్షులు దోమల పుల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శివ నాగరాజు, కె.వి శేషమ్మ, పందింటి శ్రీనువాసరావు, దేవపాటి శ్రీదేవి, శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

విశాలాంధ్ర - దర్శి : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన దర్శి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు నియోజకవర్గ పరిశీలకులు మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటీవల విడుదల అయిన ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపుల ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏవైనా ఓట్లు తొలగించి ఉంటే వాటిని మరలా చేర్పిం చడం, అర్హులైన వాటిని చేర్చడం చేయాలని అదేవిధంగా బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నిర్వహించి మినీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అందించబోయే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ష్యూరిటీ బాండ్ ప్రతి కుటుంబానికి అందజేయాలని, పెండింగ్ ఉన్న ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సమన్వయ కమిటీ సభ్యులు చిట్టె వెంకటేశ్వర్లు, పిడతల నేమిలయ్య, యాదగిరి వాసు, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైతుకు దానా అందజేత

విశాలాంధ్ర - దర్శి: పశు పోషకులు పశు గర్భధారణలో ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీని ఉపయోగించుకుని చూడి పశువులకు చేయించాలని పశు సంవర్ధక శాఖ డాక్టర్ బేబీ రాణి అన్నారు. స్థానిక పశు వైద్యశాలలో తూర్పు చౌటపాలెం రాముని చెందిన మారం సుబ్బారెడ్డి ఆవుకి ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ ద్వారా గర్భసరణ కలిగించారు వారికి ప్రభుత్వం అందించిన విలువ కలిగిన పశుదానాని ఉచితంగా పంపిణీ చేశారు. రైతు ప్రోత్సాహం కింద దానాని అందించడం జరిగిందని బేబీ రాణి అన్నారు.ఈ సందర్భంగా ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ అధికారి డాక్టర్ బసవ వేణు జిల్లా వైద్యాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాలేషావలి, డాక్టర్ పురుషోత్తమ రాజు పశుపోషకులు పాల్గొన్నారు.

అధికారుల పాత్ర కీలకం

సర్పంచి గుద్దెపోగు రమేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు: బాల్య వివాహ రహిత సుంకేసులగా నిర్మించడంలో అధికారులు, కమిటీ సభ్యులు పాత్ర కీలకమని సుంకేసుల సర్పంచి గుద్దెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.పెద్దిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.బాల్య వివాహాలు చేయడం సాంఘిక దురాచారం బాలల హక్కుల పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య వ్యవస్థలో పలు మార్పులు చేసి బాలలు అందరూ చదువు కోవాలని అమ్మవడి,విద్య దీవెన,విద్య వసతి దీవెన వంటి పలు రకాల పథకాలు ఏర్పాటు చేసి బంగారు బాటలు వేయడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందేనని, అమ్మాయి వయసు 18 అబ్బాయి వయసు 21 సంవత్సరాలు దాటిన తర్వాత మాత్రమే పెళ్ళిళ్లు చేయాలని గ్రామలలో బాల్య వివాహాల నిరోధక కమిటీతో పాటు బాల్య వివాహాల నిషేధ చట్టం 2006పై అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలు జరిపి ఇచ్చినట్లయితే ప్రత్యక్షంగా పరోక్షంగా బాల్య వివాహాలకి హాజరు అయిన వారికి 2సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధిస్తారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ శాస్త్రి, సచివాలయ సిబ్బంది కె.శ్రీను నాయక్,షేక్.అమీర్ భాష,ఎంఎల్ హెచ్ పి శ్రావణి, అంగన్ వాడి సిబ్బంది,వాలంటీర్లు తదితరులు

పంటలను కాపాడుకోవాలి

- ఏవో విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు: రైతులు తమ పొలాల్లో ఉన్న పంటలను కాపాడుకోవాలని వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు.మండలం లోని అంబవరం,వెల్లుపల్లి రైతు భరోసా కేంద్రాల్లో మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం లో పాల్గొని రైతులకు సలహాలు సూచనలు తెలియజేశారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వలన మండలంలో కంది, పత్తి, ఆముదం,మిర్చి మొదలైన పంటలు ఎండు ముఖం పట్టినవని ఈ పరిస్థితుల్లో పంటలను కాపాడు కొనుటకు 13:0:45 (పోటాషియం నైట్రేట్) లేదా 19:19:19 ఎకరాకు 1కేజీ పిచికారీ చేయవలెనని రైతులకు సూచించారు. ప్రస్తుత పంటల గురించి ఎప్పటికప్పుడుపై అధికారులకు నివేదికలు పంపుచున్నామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శేఖర్,మొహమ్మద్ నూర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.